

# మానవత్వపు చిరునామ

## కరోనా విపత్తులో తిరుగులేని సేవలు..

- సొంతడబ్బు రూ.1.50కోట్ల విలువైన శానిటైజర్ పంపిణీ
- కేటీఆర్ పుట్టిన రోజు కానుకగా రూ.1.23కోట్లతో ఆరు అంబులెన్సులు వితరణ
- విదేశాల్లో చిక్కుకున్న విద్యార్థులను స్వదేశాలకు చేర్చిన మానవతావాది
- ఎంపీ ల్యాప్స్ పాటు రెండు నెలల జీతాన్ని విరాళంగా అందజేత..

వనం నాగయ్య, కెరటం న్యూస్


ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను దశాబ్దాలుగా కంటికి రెప్పలా కాపాడుకునే ఎంపీ నామ నాగేశ్వర రావు కరోనా కష్టకాలంలో తన డబ్బులు వెచ్చించి రూ.1.23కోట్లతో ఆరు అంబులెన్సులు ప్రకటించి మానవత్వానికి చిరునామాగా నిలిచారు. యువతకు ఐకాన్‌గా, తెలంగాణ ప్రజలు గర్వంగా చెప్పుకునే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏకంగా ఆరు అత్యాధునిక అంబులెన్సుల కొనుగోలుకు సొంత డబ్బులు ఇచ్చారు. ప్రపంచ మంతా కరోనా వైరస్‌తో అతలాకుతలం అవుతున్న వేళ ఖమ్మం ఎంపీ. టీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత నామ నాగేశ్వరరావు తన ప్రాంత ప్రజలకు అండగా నిలిచారు. నేనున్నాననీ, మీకేం కాదని అభయం ఇచ్చారు. ఇచ్చిందే తడవుగా గతంలో ఏ ఎంపీ చేయని విధంగా ఆర్థిక సహాయం చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడంలోనూ తనదైన శైలిలో ముందు నిలిచి అసలైన లీడర్‌గా ప్రశంసలు అందుకున్నారు. కరోనా కష్టకాలంలో మానసికంగా తోడ్పాటు నందించ డంలోనూ నామ నాగేశ్వరరావు తనను నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజల క్షేమమే తన క్షేమమని భావించారు. ఒక వైపు తన నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు శాసనసభ స్థానాల్లో ప్రజలను ఆదుకుం టూనే మరో వైపు రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు ఏకంగా తన పుట్టిన రోజు మార్చి 15 నాటినుండే ప్రత్యేక సహాయ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**ఐదు జిల్లాల్లో రూ.1.50కోట్లతో శానిటైజర్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోజు రోజుకూ ప్రభలు తున్న కరోనా వైరస్‌ను అరిక ట్టేందుకు గాను ఖమ్మం ఎంపీ నామ



నాగేశ్వరరావు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే శానిటైజర్ పంపిణీకి శ్రీకారం చుట్టారు. అందుకు గాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా రూ.1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో ఇథనాల్ ఆధారిత సానిటైజర్‌ను తన కంపెనీ మధుకాన్





షుగర్స్‌లో తయారు చేయించి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు, సూర్యపేట ఐదు జిల్లాలకు అందజేశారు. ఇదే క్రమంలో 4.5 లక్షలకు పైగా మాస్కులను ఐదు జిల్లాలలో పంపిణీ చేయటంతో పాటుగా, జిల్లా ప్రధాన వైద్యశాలలు, డిఎంహెచ్.ఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది అందరికి ఫేస్ షీల్డ్స్ అంద జేశారు. ఖమ్మం జిల్లాలోని 58 విభాగాల ప్రభుత్వ కార్యాలయాలకు శానిటైజర్, మాస్క్‌లు అందించారు.

**ఎంపీ ల్యాప్స్ పాటు రెండు నెలల జీతాన్ని విరాళంగా అందజేత..**

తనకు వచ్చే జీతంలో ఒక నెలకు సంబంధించి



ప్రధాన మంత్రి సహాయ నిధికి పంపిణీ చేసిన నామ, మరో నెల జీతాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ సహాయ నిధికి అందజేశారు. తన ఎంపీ ల్యాడ్ నిధులనుండి రూ.5 కోట్లను కూడా కరోనా సహాయ నిధికి పంపిణీ చేసి తన పాత్ర పోషించారు. కరోనా విజృంభిస్తున్న వేళ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వివిధ ప్రాంతాల్లో చెక్ పోస్టుల్లో గస్తీ ఉండే సిబ్బందికి నిత్యం భోజనాలు, వాటర్ బాటిల్స్, గ్లోజులు, శానిటైజర్, మాస్కులు అందజేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు ఫ్రంట్ లైన్ వారియర్స్‌లో మానసిక ధైర్యాన్ని నింపారు.

**విదేశాల్లో చిక్కుకున్న విద్యార్థులను స్వదేశాలకు చేర్చిన మానవతావాది**

కరోనాతో ప్రపంచ వ్యాప్తంగా విమానాల రాకపోకలు నిలిచిపోయిన వేళ బిక్కుబిక్కు మంటూ విదేశాల్లో కాలం గడుపుతున్న రాష్ట్ర విద్యార్థులను నామ నాగేశ్వరరావు అత్యంత చొరవ తీసుకుని ఢిల్లీ పెద్దలతో మాట్లాడి రాష్ట్రానికి విద్యార్థులను రప్పించారు. ప్రధానంగా కిర్గిస్థాన్ దేశంలో చిక్కుకున్న తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు 170 మంది, ఏపికి చెందిన 65 మంది విద్యార్థులను వందే భారత్ మిషన్ ద్వారా వెనుకకు తీసుకురావటానికి కృషి చేశారు. సుబ్రమణ్యం జై శంకర్‌కు లేఖ రాయటంతో పాటుగా అక్కడి విదేశీ ఎంబసీ వాళ్లతో మాట్లాడారు. దీంతో తమ బిడ్డలు ఇండ్లకు చేరడంతో వారి తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిచింది. కన్నబిడ్డలను ఇండ్లకు చేర్చి వందలాది కుటుంబాల్లో ఆనందం నింపిన ఎంపీ నామ నాగేశ్వరరావును నేటికీ ఆయా కుటుంబాలు గుర్తుచేసుకుంటూ ఉన్నాయి.

## విపత్తు కాలంలో నామ ట్రస్టు సేవలు..

ఆపదలో ఎవరున్నా వారికి సాయం చేయాలనే ఆశయంతో నెలకొల్పిన నామ ట్రస్టు విపత్తుకాలంలో పేదలకు, అన్ని వర్గాల ప్రజలకు అండగా సేవల్లో అమోఘంగా విరాజిల్లుతోంది. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా నామ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్-19 కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో అంబులెన్సను ప్రకటించితన ఉదారాతను చాటుకున్నారు. సేవ చేయాలనే... గిరిజన గ్రామాల్లో పేదవారికి మరియు పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. (అశ్వారావు పేట నియోజకవర్గం) కల్లూరు పట్టణానికి చెందిన మోటమర్రి వేణుగోపాలరావు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారికి రూ.1.60 లక్షల విలువైన అత్యవస మందులు అందించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పలువురికి తమ ట్రస్టు ద్వారా అత్యవసర మందులు యుద్ధ ప్రాతిపదికన అందించారు. కోవిడ్ బారిన పడిన వారితో వ్యక్తిగతంగా ఫోన్‌కాల్ మాట్లాడి వారికి ధైర్యం నింపారు. లాక్‌డౌన్ సమయంలోనూ తన క్యాంపు కార్యాలయ సిబ్బంది నిత్యం కార్యాలయంలో ఉండి ప్రజలకు సాయం చేశారు. రాజకీయాలకు అతీతంగా తన నియోజక వర్గ ప్రజలకే కాకుండా ఐదు జిల్లాల్లోనూ తన అమోఘమైన సేవలు విస్తరిం చిన నామకు ప్రజల మనసుల్లో ఒక ప్రత్యే స్థానం సంపాదించుకున్నారు. తాను ప్రకటించిన ఆరు అంబులెన్సను ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట (ఎన్నికల సమయంలో హామీ, కొత్తగూడెం నియోజకవర్గాలకు పంపిణీ చేశారు.

## ప్రజల ప్రాణాల కన్నా ఏదీ ముఖ్యం కాదు..



**ప్రజల ప్రాణాల కన్నా ఏదీ ముఖ్యం కాదు, వారి బాగోగులే నాకు ప్రధానం. నాపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన వారు లాక్‌డౌన్‌తో ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో నేను పుట్టిన రోజు వేడుకలు సరికాదని రద్దుచేసుకున్నాను. ఆ రోజున పూలదండలు, స్వీట్లు పంచడం కన్నా కార్యకర్తలు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేయడం' ఆనందంగా ఉంది. ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటంలో మిగిలే సంతోషం కన్నా మరేదీ ఆశించను. ఆరు అంబులెన్సులతో ప్రజలకు వైద్యం మరింత చేరువ కావలన్న ప్రధాన ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నాను.**

- నామ నాగేశ్వరరావు,

**ఖమ్మం ఎంపీ, టీఆర్ఎస్ లోక్సభ పక్షనేత**

## వలస కార్మికుల కుటుంబాల్లో వెలుగులు పంచారు



**2020 మార్చి 22న దేశ వ్యాప్తంగా నిరవధికంగా విధించిన లాక్ డౌన్ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఇరుక్కున్న వలస కార్మికులను వారి స్వస్థలాలకు పంపించటానికి ఖమ్మం ఎంపీ నామ అనేక విధాలుగా సాయం చేశారు. అందులో ముఖ్యంగా వివిధ రాష్ట్రాల ఎంపీ లతో ఫోన్లో మాట్లాడి ఆయా ప్రదేశాలకు వెళ్లాల్సిన వలస కార్మికులను దేశవ్యాప్తంగా వారి స్వస్థలాలకు పంపించటానికి అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేశారు. వారు వెళ్లే సమయంలో మార్గమధ్యంలో ఇబ్బందులు పడకుండా నిత్యావసర వస్తువులు అందజేశారు. లాక్‌డౌన్ సమయంలో తన క్యాంపు కార్యాలయం వేదికగా చేసుకుని పలు ప్రాంతాల్లో ప్రతిరోజు 500 మంది అన్నార్థులకు భోజనం అందించారు.**

**మేళ్ల చెర్వు వెంకటేశ్వరరావు,**

**ప్రముఖ సామాజిక వేత్త**

